జాతీయ దినపత్రిక
# తరంగాలు
ఆదివారం 15, సెప్టెంబర్ 2024

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



## అసమర్థుడి జీవన యాత్రలా
# రేవంత్ పాలన



- పాడిని హౌజ్ అరెస్ట్ చేయించి దాడి చేశారు
- దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు
- అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్

**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:** రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ 2

## మోడీ ఇంట్లో కొత్త జీవి

# అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు

### కౌశిక్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసుల కేసు నమోదు



**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:** హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గాంధీ సోదరుడు, కుమారుడు పృథ్వీతోపాటు కార్పొరేటర్లు వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్‌లను నిందితులుగా చేర్చారు. ఈ నెల 12న కౌశిక్‌రెడ్డి నివాసంపై అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు అంటూ ఇంటికే పరిమితం చేసిన పోలీసులు.. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ దాక 9 కిలోమీటర్లు మందీమార్బలంతో అరికెపూడి బయల్దేరినా పోలీసులు చూడనట్టే ఉండిపోయారు. భారీ కాన్వాయ్‌తో కౌశిక్ ఇంటికి చేరిన గాంధీ.. తన అరుచరులతో కలిసి ఆయన నివాసంపై దాడికి పాల్పడ్డారు. టమాటాలు, గుడ్లు, రాళ్లతో విధ్వంసం సృష్టించారు. ఇంటి అద్దాలు పగులగొట్టారు. పూల కుండీలను ధ్వంసం చేశారు.కాగా, ఇదే వ్యవహారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహా 15 మంది ఆయన అనుచరులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఇప్పటికే రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదుచేశారు. కౌశిక్‌రెడ్డితోపాటు గచ్చిబౌలి పోలీసులు సైతం ఎమ్మెల్యే గాంధీ, అతడి అనుచరులపై ఫిర్యాదులు చేయడంతో ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దాడి, హత్యాయత్నం చేసినట్టు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయగా, తమ విధులకు ఆటంకం కలిగించినట్టు గచ్చిబౌలి ఎస్ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు వేర్వేరు 2

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సిఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సిఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సబంధం అన్న శ్రీధర్ బాబు

**తరంగాలు ప్రతినిధి/కరీంనగర్:** బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం.




గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు 2

# మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్

### అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు
### బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:** మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా,గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి,బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

## ప్రాంతీయ విద్వేషాలు
# రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొన్నం
### రాజకీయాలకు అతీతంగా నిమజ్జనం

**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:** ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించలేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా? అని పొన్నం




ప్రశ్నించారు. ఐక్యతకు హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తోందని, ఎక్కడైనా అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరించాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, 2

# మోడీ ఇంట్లో కొత్త జీవి



**తరంగాలు /న్యూఢిల్లీ:** మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోడీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓ ఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చింది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూడను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.



# అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

మొదటిపేజీ తరువాయి

మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను



తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు. పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన పిఎసి పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

మొదటిపేజీ తరువాయి

వినిపించాలని కోరుకుంటున్నాం.ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు



సోలార్ పవర్ అందించనున్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేదన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్ లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొసం భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బీఅర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఅర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్స్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్ కి ఈ బ్జడెట్ లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థికమంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

అపోహలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. 17న జరిగే నిమజ్జన వేడుకలు రాజకీయాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. జంటనగరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నిమజ్జనంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వరమే తెలియజేయాలి. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి. 16న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం మతపెద్దలు 17న జరుపుకునేలా అంగీకరించారని మంత్రి పొన్నం పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లాస్థాయిలో అధికారులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ అనుదీప్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా పోలీస్ యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. ఈ వేడుకల్లో మొత్తం 25 వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు.

# అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు

మొదటిపేజీ తరువాయి



ఫిర్యాదులపై గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు అతడి అనుచరులు ఉప్పలపాటి శ్రీకాంత్, బీ గౌతమ్‌గౌడ్, రాంపల్లి వెంకటేశ్, జీ రాములు, నరేశ్, మేల శివ, రాధిక, మంజుల, చంద్రికగౌడ్, రంగం నాగేందర్‌యాదవ్, డీ వెంకటేశ్ గౌడ్, అశ్రఫ్, రఘునాథ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులపై పలు సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించారంటూ గచ్చిబౌలి ఎస్‌ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై కేసులు నమోదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన గాంధీ, అతడి అనుచరులపై రెండు వేర్వేరు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి.

# ప్రత్యేక అధికారుల పాత్ర కీలకం

- ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలి...
- నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి...
- వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి..
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** గ్రామపంచాయతీల అభివృద్ధిలోప్రత్యేక అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామిరెడ్డి తో కలసి మండల పరిషత్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం,నర్సరీ, త్రాగునీరు, విద్యుద్దీపాలు, మురుగు కాలువలు,అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామపంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామం లోని పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చరిత్రను వక్రీకరిస్తే గుణపాఠం తప్పదు

**దోపిడి విముక్తి కావాలంటే సామాజిక వర్గ పోరాటాలే ఏకైక మార్గం**
**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించబడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ఉటంకిస్తే తగిన గుణపాఠం తప్పదని, దోపిడి విముక్తికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటాలే ఏకైక మార్గం అని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎంసిపిఐ(యు) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ స్థానిక వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి అండర్ బ్రిడ్జి వరకు ఎర్రజెండాలు చేత బూని ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వరంగల్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన సభ జరగగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు భూమి భక్తి విముక్తి కోసం నైజాం రజాకార్లకు, నెహ్రూ పటేల్ సైన్యాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేస్తే నేటి బిజెపి పాలకులు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు మతం రంగు పులిమి ఆ మాటన పెట్టుబడుదారులకు అనుకూలంగా విధానాలను రూపొందించి రజాకార్ల మాదిరిగానే విధానాలు అవలంబిస్తున్నారని రజాకార్లకు వారసులు బిజెపి కాంగ్రెస్ పార్టీలే అని నిజమైన రైతాంగ సాయుధ పోరాట వారసులు స్ఫూర్తి ప్రదాతలు కమ్యూనిస్టులేనని, నాడు నేడు భూమి కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతూనే ఉన్నారని ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారం చేపట్టాక హామీలను విస్మరించి ప్రజలపై భారాలు మోపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితులలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని గుర్తు తెచ్చుకొని ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ, పార్టీ జిల్లా నాయకులు ఐతం నగేష్, ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, నగర నాయకులు పరిమళ గోవర్ధన్, రాజు, అప్పనపురి నరసయ్య, నలివెల రవి,జటబోయిన నరసయ్య, కొడారి నరహరి, చందరాజు, నిర్మల బిందు, లావణ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో భాదపడుతున్న
# బాధితులకు చల్లా పరామర్శ





**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్న దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కేతిపెల్లి శ్రీధర్ రెడ్డిని,దామెర మండల ఆంధ్రజ్యోతి విలేకరి మన్నెం ఇంద్రా రెడ్డిని,ఊరుగొండ మాజీసర్పంచ్ మల్లాడి రాజిరెడ్డి కోడలు మల్లాడి సింధు లను శనివారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.వారి వెంట పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు గండు రాము,మాజీ వైస్ ఎంపిపి ఎండి జాకిర్ అలీ, బిఆర్ఎస్ నాయకులు కాంతాల కేశవ రెడ్డి, పుల్యాల రఘుపతి రెడ్డి,సావురే రాజేశ్వర్ రావు,రమేష్ తదితరులు ఉన్నారు.

## 62వడివిజన్ లోని గణపతులను దర్శించుకున్న
# కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్





**తరంగాలు ప్రతినిధి: కాజీపేట/** కాజీపేట పట్టణం 62వ డివిజన్ విష్ణుపురిలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెస్లీస్కూల్ ప్రిన్సిపల్ రామచంద్రమూర్తి,ఆటోజానీ యూత్అసోసియేషన్, సంఘంపెద్దలు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపతి మండపాలను కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని జక్కుల రవీందర్ యాదవ్ ప్రారబించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ కు పెద్దలు,యూత్ సభ్యులు, కాలనీవాసులు ఘన సన్మానం చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్జక్కుల మనస్పూర్తిగా ఆ భగవంతుని వేడుకుంటూ ప్రజలంతా గణపతి భగవానుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగించి విజయాలు సాధించాలని, అలాగే ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,వర్ధిల్లాలని మనస్పూర్తిగా వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్ చిట్టి, శ్రీధర్, శివరాం, రాజేష్, విజేందర్, రాజ్ కుమార్, ఈశ్వర్, అరుణ్, వంశీ, కిరణ్, యూత్ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు, యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి రూ.25,116 విరాళం



పడిదెల నర్సింగారావు జ్ఞాపకార్థం గా అందజేసిన వారి కుమారుడు పడిదెల వేణుగోపాల్ రావు-అన్నపూర్ణ దంపతులు...

**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కీర్తిశేషులు పడిదెల నర్సింగారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు పడిదెల వేణుగోపాల్ రావు-అన్నపూర్ణ దంపతులు వడ్లకొండ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా 25,116 రూపాయలు విరాళంగా నగదు ను ఆలే కమిటీ సభ్యులకు అందజేశారు. వారిని వారి కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని ఆ దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు

# ఉపాధ్యాయుల సమస్యల సాధనకై కృషిచేస్తాం

పిఆర్టియుటిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి.



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:** ఉపాధ్యాయ సమస్యల సాధన కై తమ సంఘం పనిచేస్తుందని పి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి తెలియచేసారు. పి ఆర్ టి యు వర్ధన్నపేట మండల విస్తృత స్థాయి సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పీఠముళ్లతో పెనవేసుకున్న ఏకీకృత సర్వీస్ రూళ్లను త్వరలో సాదించుకుంటామనే ఆశావాహన్ని వ్యక్తం చేసారు.ఇంకా ఉపాధ్యాయుల కుహెల్త్ కార్డ్స్, పెండింగ్ డి. ఎ లు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వంటి అనేకమైన సమస్యలున్నాయని ప్రభుత్వంతో చర్చలతో సాధించుకుంటామని తెలియచేశారు. ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వంతో మెరుగైన పీఆర్సీ సాధించుకుంటామని తెలియచేశారు. ఇంకా కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు తో వేతనాలు వంటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భముగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, పదోన్నతి పొందిన కార్యవర్గ సహచరులను, మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం 2024-25, 2025-26 సంవత్సరాల కు గాను నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా నిమ్మ మనుజేందర్ రెడ్డి జెడ్పిహెచ్ఎస్ వర్ధన్నపేట,.ప్రధాన కార్యదర్శి గా వెంగళ అశోక్ కుమార్ ఎస్ జి టి, ఎంపీపీస్ కుమ్మరిగూడెం,అసోసియేట్ అధ్యక్షులు గా తమ్మి దయాకర్ ఎస్ ఏ (తెలుగు) జెడ్ పి హెచ్ ఎస్ చెన్నారం,ఉపాధ్యక్షులు గా బొమ్మినేని జితేందర్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా కూరాకుల సుజాత ఎస్జిటి ఎంపీపీస్ దమ్మన్నపేట్,మహిళా కార్యదర్శి ధార భవాని జెడ్ పి హెచ్ ఎస్ ఇల్లంద,కార్యదర్శి ఈ స్వప్న సిఆర్టి కేజీబీవీ ఇల్లంద, ఎలక్షన్ అధికారులుగా రవీందర్, రఘు, నితిన్ రెడ్డి వ్యవహరించారు.



## సీతారాం ఏచూరినీ కోల్పోవడం
# పార్టీకి తీరని లోటు





**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** సీతారాం ఏచూరి నీ కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవడమే నిజమైన నివాళి అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు.శనివారం సిపిఎం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ సిపిఎం జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్ లో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ.... సీతారాం ఏచూరి ఆగస్టు 12 1952 జన్మించి, హైదరాబాదులో విద్యా అభ్యాసం చేసి జే ఎం యు సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నుండి అధ్యక్షునిగా 3 పర్యాయలుగా గెలుపొంది అనేక విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాటం నిర్వహించారు ఎమర్జెన్సీ పిరియడ్లో జైలు జీవితం కూడా గడిపినటువంటి పరిస్థితి సీతారాం ఏచూరి ది అనంతరం కమ్యూనిస్టు నాయకునిగా ఎదిగి నిరంతరం శ్రమ దోపిడికి వ్యతిరేకంగా కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి మహోన్నత వ్యక్తిగా, సమాజం గర్వించేదగ్గ మహాయోధునిగా కామ్రేడ్ సీతారాం ఏచూరి ఎదిగారని ఆయన అన్నారు. రాజ్యసభ ఎంపీగా ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు ప్రపంచ మేధావిగా కూడా గుర్తించబడ్డ గొప్ప వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు అదేవిధంగా చిన్న వయసులోనే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నిక కావడం జరిగింది అంచలంచెలుగా ఎదిగి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. ఈనెల 12వ తేదీన ఊపిరితిత్తుల ఈబ్బందితో ఆయన మరణించడం జరిగింది ఆయన మరణం ఆయన మరణం వల్ల దేశం ఒకవిధ విషాదంలో మునిగిపోవడం జరిగింది అదేవిధంగా అలాంటి గొప్ప నాయకుని కోల్పోయిన భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తీవ్ర సంతాపాన్ని తెలియజేయడం జరిగింది ఆయనకు నిజమైన నివాళులర్పించడం అంటే ఆయన ఎంచుకున్న మార్క్సిజం లేనినిజం సిద్ధాంతాన్ని మోస్తూ వర్గ పోరాటాల ద్వారా ఈ సమాజంలో పీడిత ప్రజలకు స్వతంత్రత కల్పించడం కోసం సోషలిజాన్ని సాధించాలని అప్పుడే సీతారాం ఏచూరికి నిజమైన నివాళులర్పించడం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు సింగార బాబు, నలిగంటి రత్నమాల, భూక్య సమ్మయ్య, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమార్ స్వామి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి







**తరంగాలు /రాయపర్తి:**గణనాథుని నవ రాత్రి ఉత్సవాలు గ్రామ గ్రామాన ప్రజలు అంబారాన్ని అంటేలా సంబరాలను జరుపుకుంటున్నారు. శనివారం ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మైలారం, కేశవాపురం,ఎర్ర కుంట తండా, కిష్టాపురం,వెంకటేశ్వర పల్లి, సన్నూరు, పనీస్ తండాల్లో గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలతో కలిసి కొళాటం ఆడారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్క గణపతి కమిటీకి రూ.5 వేలు చందాగా ఇచ్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ప్రజా సేవ చేయడానికే ముందుకు వచ్చినట్లు తెలిపారు. కష్టపడి సంపాదించిన ప్రతి రూపాయిలో కొంత భాగం ప్రజాసేవ చేయడానికి కంకణబద్ధులైనట్లు వ్యాఖ్యానించారు. గ్రామాల్లో యువకులు ఐకమత్యంగా ఉంటూ గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. పాఠశాలలకు, దేవాలయాలకు,పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సురేందర్ నాయక్, సుధాకర్, గబ్బెట బాబు, చిర్ర శ్రీధర్, భిక్షపతి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:** సత్యం గార్డెన్స్ నందు భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 లో బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజ సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారత్ ను నిర్మిద్దాం, రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు, కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది, ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యకర్తల సహకారంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని గ్రామాలలో విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సభ్యత్వ నమోదు కోసం 8800002024 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి తద్వారా మీ యొక్క వివరాలు పొందుపరిచి భారతీయ జనతా పార్టీ సభ్యులు కాగలరని కోరుచున్నాను.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ , జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ పాపారావు, జిల్లా సభ్యత్వ సహ ప్రముఖ పాపన్న, జిల్లా సభ్యత్వ ప్రముఖ కుసుమ సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వర్ధన్నపేట నియోజకవర్గం సభ్యత్వ ప్రముఖ మల్లాడి తిరుపతి రెడ్డి, హన్మకొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి , మల్లారెడ్డిపల్లి పాక్స్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు పట్టపురం ఏకాంతం గౌడ్ , హసన్ పర్తి మండల మాజీ జెడ్పిటిసి సునీత, జలగం రంజిత్, మజ్జిగ జైపాల్ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.